శ్రీమతి సహదేవ తారాదేవి

ఏడుకొండల వెంకటరమణా గోవిందా!
గోవిందా!
వడ్డికాసుల వెంకటరమణా గోవిందా!
గోవిందా!

"లెయ్యండ్రా! లెయ్యండీ! ఏగు సుక్క పొడిసింది! అద్దదుగో అయ్యోర్లు పాటలు పాడుతూ కొండెక్కుతుండారు!"

అని ఒకరి నొకరు లేపుకుంటూ కొండ పొడుగునా బిలబిలమంటూ భిక్షుక జనం ఒక్కసారిగా మేలుకున్నారు. పైమీది గుడ్డలు ముందు పరుచుకుని కూర్చున్నారు. ఎండనక, వాననక, కొండమెట్లమీద కూర్చుని వచ్చిపోయే యాత్రికుల ముందు చెయ్యి చాపి బ్రతుకు వెళ్ళబుచ్చుకునే బిచ్చగాళ్ళు వాళ్ళు. కళ్ళూ కాళ్ళూ లేని వారు, చీము నెత్తురు కారే వ్రణాలవారు, రకరకాల రోగులూ, దిక్కూ దివాణం లేని వారు, అయిన ఆ బిచ్చగాళ్ళకు కొండ మెట్లే మహదాశ్రయం. ఏడుకొండలవాడే ఏలుగడ. యాత్రికుల దయాభిక్షయే జీవనోపాధి.

బిచ్చగాళ్ళలో అంగవిహీనులు ఎక్కువ సంపాదనపరులు గనుక వాళ్ళకు విలువ ఎక్కువ. పొట్టకక్కుర్తికోసం తమ కన్న బిడ్డల్నే వికలాంగుల్ని చేసే పాపిష్ఠివాళ్ళు కూడా అందులో ఉన్నారు. దొంగ వ్రణాలు సృష్టించుకుని బాధితులయిన బిచ్చగాళ్ళ నోళ్లో దుమ్ముకొట్టి, యాత్రికుల కళ్ళు కప్పి నాల్గు డబ్బులు గుంజుకునే వాళ్ళూ ఉన్నారు.

"ఏడుకొండల వెంకటరమణా గోవిందా
గోవిందా!
వడ్డికాసుల వెంకటరమణా గోవిందా
గోవిందా!"

డోలీలవారూ, కాలినడకలవారూ, రోగులూ, భోగులూ, పేదవారు, గొప్పవారు, పిన్నలూ, పెద్దలు, గుంపులు గుంపులుగా ఒకే గమ్యస్థానాన్ని ఉద్దేశించి ముందుకు సాగిపోతున్నారు. చుక్కలు వెలవెలపోయే ఆ మసక చీకటిలో దారికిరు ప్రక్కలా ఎలక్ట్రిక్ బల్బులు యాత్రికులకి దివిటీలు పడుతున్నాయి. చుట్టుప్రక్కల దట్టంగా పెరిగి చీకట్లు చిమ్ముతున్న చెట్లమీదనుంచి పిట్టలు ఏడుకొండలస్వామికి మేలుకొలుపులు పాడుతున్నాయి.

వెంకన్న ఒళ్ళు విరుచుకుంటూ లేచాడు. కండలు తిరిగి, నల్లగా మెరుస్తున్న ఒంటికి దుమ్ము పట్టించుకున్నాడు. రెండు కాళ్ళు ఎడమ చేయి వెనక్కి విరిచి పట్టీలు బిగించి కట్టాడు. ఒంటిన అక్కడక్కడ ఎఱ్ఱని జిగురు రంగులో దూది ముంచి పట్లు వేశాడు. కళ్ళ వెంట మొసలి కన్నీళ్ళు కారుస్తూ,

బాబులు బాబులా! బాబులు బాబులా!
దానాలు సెయ్యండి బాబులా
కాళ్ళు సేతులు లేవు బాబులా! అంటూ

రాగం సాగించాడు.

అతనికి కొంచెందూరంలో చుక్కమ్మ తన కమ్మని కంఠంతో నీరసంగా,

చూడకళ్ళు లేవు నారాయణా
తినను తిండీ లేదు నారాయణా
దరమదాతలు మీరు నారాయణా
చల్లన్ని తల్లులూ నారాయణా
సక్కన్ని తల్లులూ నారాయణా
సల్లగా వరిదిల్లాలి నారాయణా

అని పాడుతూంది. చుక్కమ్మ ప్రక్కనే తానుకూడా అడుక్కుంటూ, డేగలా చుక్కమ్మని కనిపెడుతూ 10 నిముషాల కొకసారి ఆమె సంపాదనని సేకరించుకుంటున్నది ముసలవ్వ. పాపం చుక్కమ్మకి ప్రపంచమంతా చీకటే. చీకిన చీర చిరుగుల్లోంచి పైకి పొంగుతూన్న పరువంపు వంపు సొంపులు తన చక్కదనానికి వన్నె పెట్టగా, చుక్కమ్మ తతిమ్మా బిచ్చగాళ్లలో వేరుగా కనిపించిపోయేది. ఆమె చక్కదనాన్నీ, గుడ్డితనాన్నీ చూచి జాలిపడి యాత్రికులామెకు బిక్షవేయకుండా వెళ్లేవారు కారు.

ప్రొద్దెక్కుతున్నకొద్దీ యాత్రికుల రద్దీ హెచ్చిపోతున్నది. బిచ్చగాళ్లరొదతో యాత్రికుల గోలతో కొండ మారుమ్రోగిపోతున్నది. వెంకటేసు తోకతెగిన నక్కలా ఒక్కటే మోత. చుక్కమ్మ ఆగాగి నీరసంగా పాడుతున్నది. వేసే ధర్మాత్ములు బిచ్చం వేస్తున్నారు. వేయని వాళ్ళని బిచ్చగాళ్లు తిట్టిపోస్తున్నారు.

ముందు నునువెచ్చగా, సున్నితంగా తాకిన నీరెండ, క్రమేపి ముదిరి చిటచిటలాడుతూ క్రిందమెట్లనీ, మెట్లమీద జనాన్నీ మాడ్చివేస్తున్నది. ప్రొద్దు నడిమింటి కెక్కగానే ముసలవ్వ ముంతల్లో చద్ది కూడు తీసుకొచ్చి వెంకటేసుకీ, చుక్కమ్మకీ పెట్టింది. కూడు తిని నీళ్ళుతాగి వాళ్ళు యథాప్రకారంగా వ్యాపారంలో మునిగిపోయారు. ప్రొద్దువాటారే వఱకు, యాత్రికుల సద్దు మణగేవఱకు వాళ్ళక్కడనుంచి కదలలేదు.

క్రమంగా ముదిరిన చీకట్లు ఎలక్ట్రిక్ బల్బుల వెలుగుచూసి ఝడిసి ప్రక్కనున్న చెట్లనీడ ల్నాశ్రయించాయి. వెంకటేసు డబ్బులు లెక్కపెట్టుకుని రహస్యంగా కొంత రొండిలో ముడేసుకుని తిన్నగా అవ్వదగ్గరికి వెళ్ళాడు. కోరమీసం మెలేస్తా విలాసంగా చుక్కమ్మకేసి చూపు విసిరి "అవ్వా ఈయాల ఎన్ని డబ్బులొచ్చి నాయి." అన్నాడు.

"సుక్కమ్మకి 1-8-0 నాకు 0-2-0"

"నూడగా నూడగా గుడ్డోళ్ళే నయంగా ఉండారు"

"మరేంటనుకుండావు. సుక్కమ్మ గుడ్డితనం సూసి దరమరాజు లేత్తారు; సక్కదన నూసి సిన్న మారాజు లేత్తారు, సక్కదన గుడ్డితనం రెండూసూసి అమ్మోర్లేస్తరు నీ కాడా నాకాడా ఏంసూసి ఏస్తరురా ఎంకయ్యా" అన్నది ఈసడింపుగా ముసలవ్వ.

"అంతేలే. ఇదో నా అర్ధరూపాయి. కూడు ఒండు కూరట్టుకొస్తా" అని ముసలవ్వచేత పావలా పెట్టి పావలా కూరకి తీసుకు బయలుదేరాడు వెంకటేసు.

కోరమీసాల ఎంకటేసు కొండమీదకి వచ్చి నెలైంది. తండ్రి తాతల దగ్గరనుంచి సంక్రమించిన భిక్షుకవిద్యతో అతను రోజుకొక రకంగా అంగవైకల్యాలు సృష్టించుకొని యాత్రికులవద్ద డబ్బు గుంజుతాడు. కొండమీదకి రాగానే అతనికి చుక్కమ్మ కంటబడ్డది. చుక్కమ్మ చక్కదనం చూడగానే అతనికి గుండెల్లో గుబులు బైలుదేరింది. కోరిన వస్తువును న్యాయాన్యాయ విచక్షణ లేకుండా పొందాలన్న పట్టుదలతో పాటుపడే నైజం వెంకటేసుది.

పొందిన తరువాత ఆ వస్తువుకు విలువ తగ్గిపోవడం, చీకిన తాటిటెంకలా దాన్ని విసిరివేయడం కూడా అతనికి పరిపాటి. చుక్కమ్మని పొందాలన్న తహతహతో నెమ్మదిగా అతను అవ్వ ప్రక్కన చేరాడు. తాను తెచ్చిన డబ్బు లామెకిచ్చి ఆమె చేత కూడు వండించుకు తిని ఆమెతో దూరపు చుట్టరిక మొకటి కలుపుకున్నాడు. వెంకటేసు తియ్యతియ్యని కబుర్లకి అప్పుడప్పుడు ఇచ్చే డబ్బులకి ముసలవ్వ పూర్తిగా లొంగిపోయింది.

వెంకటేసు కూర పట్టుకొచ్చి అవ్వకిచ్చి చుక్కమ్మ ప్రక్కగా జేరి చుట్టదమ్ము పీలుస్తూ సన్నగా పాటందుకున్నాడు.

సుక్కల్లో ఓ సిన్నదానా
సక్కాని ఓ సిన్నదానా
సూశానులే నీ ఒయ్యారం
సూపవులే మమకారం. ॥సు॥
జాజిపూలా పందిరిక్రిందా
మల్లెపూలా పానుపుమీదా
సూశానులే నీ ఒయ్యారం
సూపవులే మమకారం. ॥సు॥

పాట వింటున్నకొద్దీ చుక్కమ్మ మరింత ముడుచుకుపోయి చిరుగులగుడ్డ ఒంటిమీదకు తీసుకుని ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది.

ఎల్లాలమ్మ కొండమీద కానాషే వచ్చింది. కూడొండుకు నేచోట అవ్వతో నేస్తం కలిపింది. చింకిపాతల్లో ముత్యంలా మెరుస్తున్న చుక్కమ్మను చూచి చూచి ఉండబట్టలేక,

"అవ్వా సుక్కమ్మ నీకేమవుద్ది?" అని అడిగేసింది.

"నాకేటవుతాదే. సిన్నతనాన ఎవురో నామాలయ్యోరు నాకాడదిగిడిసిపోయిండు. ఆ యేలనుంచి ఈ ఏలదాకా నేనే సాకుకొచ్చినా" అన్నది.

ముడుచుకు పడుకున్న చుక్కమ్మ గుడ్లలో నీళ్ళు గిర్రున తిరిగాయి. తనకు ఇంకా ఊహ సరిగ్గా రాని చిన్నతనం. తండ్రి పోవడం, సవితితల్లి అన్నగారు తీర్థయాత్రల మిష బెట్టి తమ దేశంనుంచి వెంటబెట్టుకు కొండమీదకు తీసుకు రావడం, ఇప్పుడు తన్ను చూస్తున్న ముసలవ్వతో ఏదో గుసగుసలాడడం, తరువాత కనిపించకుండాపోవడం గుర్తుకువచ్చింది. ఆ మరునాడు తాను తండ్రిదగ్గరికి పోతానని ఏడిస్తే అవ్వ నాలుగు బాదులు బాది నోరు నొక్కింది. ఏడ్చి ఏడ్చి అలసి నిద్రపోయింది తాను. ఆ రాత్రి నిద్రమత్తులో ఉన్న తన కళ్ళు బలవంతంగా తెరిచి అవ్వ ఏదో పసరు పోసింది. అప్పటినుంచే తన కళ్ళకు మసకలు వచ్చి గుడ్డివై పోయాయి. కళ్ళు పోయి దిక్కుమాలిన తనకు అవ్వ కూడు పెట్టి అడుక్కోవడం నేర్పింది. ఒక్కసారి తన గుడ్డికళ్లు తడిమి చూసుకుని బొటబొట కన్నీరు కార్చసాగింది నిశ్శబ్దంగా చుక్కమ్మ.

"అవ్వా ఈ సూల ఎన్నిడబ్బులొచ్చాయి" అన్నాడు.

ఎల్లాలు మళ్ళా అందుకుంది.

"అయితే, అవ్వా సుక్కమ్మ పెళ్ళీడుకొచ్చిందిగందా. పెళ్ళికొడుకును సూసినావా"

"ఒలి తక్కువని గుడ్డిదాన్ని కట్టుకుంటే రోజుకు దొంతికు కుండలు పగలబొడిసిందంట. గుడ్డిదాన్ని ఎవురు సేసుకుంటారు యెల్లాలమ్మ."

"గుడ్డిదయితే నేం. మనోళ్ళలో సుక్కమ్మ సక్కదనం ఎవురి కుందవ్వా. సుక్కమ్మ సంపాదన రోజూ 1 రూపాయిదాకా కళ్ళ చూస్తావంటగందా! ఇక పెళ్ళికొడుకులే రారా."

"సుక్కమ్మ నిడిసి నే ఉండలేను. ఎవురన్నా సుక్కమ్మని సేసుకుని నాకాడనే ఉంటే పిల్ల నిస్తా" అన్నది ముసలిది. కాని చుక్కమ్మ ఎడబాటుకన్నా చుక్కమ్మ సంపాదనతోటి ఎడబాటు సహించలేనన్న రహస్యాన్ని మాత్రం ముసలవ్వ బయట పెటలేదు. సమయాన్ని జారపెట్టేవాడు కాడు వెంకటేసు. ఇంత సేపూ కిమ్మనకుండా

★ వారఫలం ★

వాళ్ళ మాటలు వింటూన్నవాడు హాఠాత్తుగా,

"పోనీ అవ్వా! సుక్కమ్మను నీ సుట్ట పోడ్ని నాకే యివ్వకూడదా. మనమంతా ఒక్క కూటికుండనే ఒండుకోవచ్చుగందా". అని మాట విసిరాడు.

"సుక్కమ్మని నాకాడే ఉంచుతానని మాటిస్తే ఎందుకివ్వను ఎంకటేసూ" అన్నది ముసలవ్వ అప్యాయంగా. ఏడు కొండలసామి సాక్షిగా మాటిచ్చాడు వెంకటేసు.

ఈవిధంగా చుక్కమ్మపెళ్ళి చుక్కమ్మ యిష్టానిష్టాలతో నిమిత్తం లేకుండానే స్థిర పడిపోయింది. చుక్కమ్మపెళ్ళికి అందరి పెళ్ళిళ్ళకుమల్లే బాజాలు, భోజనాలు, మంత్రాలూ మొదలైన అర్భాటాలేమీ జరగ లేదు. బిచ్చగాళ్ళ పెళ్ళికి అర్భాటా లెక్కడనుంచి వస్తాయి? మంచిరోజు చూసుకుని వెంకటేసు చుక్కమ్మ పీకకు పసుపుకొమ్ముతోటి తాడుకట్టి ఆమెమీద సర్వహక్కులూ సంపాదించుకున్నాడు.

2

కాలం గడచిపోతున్నది. సంసారి అయిన చుక్కమ్మలో ఇప్పుడొక కొత్త మార్పు వచ్చింది. ఆమెకు నెల మసలింది. వేవిళ్లకు వేగలేకపోతున్న చుక్కమ్మను చూసి జాలిపడి ఎల్లాలు తాను దిగువ తిరుపతికి వెళ్ళినప్పుడల్లా చేతిసబ్బులతో చిలు తిండ్లు కొని ఎవరూ లేకుండా చూసి చుక్కమ్మచేత పెట్టేది. ఊరికే తీసుకో డానికి సిగ్గుపడి చుక్కమ్మ వద్దని ఎంత చెప్పినా ఎల్లాలు వినేదికాదు.

"నా కవురున్నారే పిల్లా. ముసలిముండ నీ సంపాదన కూడేసుకోవడమే కాని నీఅలనా పాలనా సూడదుగందా. ఇక ముండల్ని మరి గిన ఎంకటేసు నీమాటే పట్టించుకోడు గందా" అనేది కటువుగా.

చుక్కమ్మ గుడ్లవెంట నీళ్ళు కుక్కుకునేది. తన అధ్వాన్నపు బ్రతుక్కితోడు కట్టుకున్నవాడు ముండలనుతాకోరవడం ఆమెకు పుండుమీద కారం రాచినట్లుం డేది. ఆమె జీవితంలో ఇంతవఱకు కన్న తల్లిలా ఆశ్వాసించింది ఒక్క ఎల్లాలే. నా అనేవారు లేని ఎల్లాలుకు చుక్కమ్మంటే ఎందుకో చెప్పలేని ప్రేమ పుట్టుకువచ్చింది. ఎల్లాలు పగలంతా కష్టపడి కొండమీద పుల్లలేరుకుని మరునాడు దిగువతిరుపతిలో ఇళ్ళవెంట తిరిగి అమ్ముకునేది. ఆ సబ్బుతో పచారి సరుకులు కొని కొండమీద బిచ్చగాళ్ళకమ్మేది. ఎల్లాలుకు అడుక్కోవడం మంటే అసహ్యం.

"భగవంతుడిచ్చిన కాళ్ళుసేతులు సల్లంగ ఉండాలి కాని నాకు కూటికి లోటేంటే పిల్లా. మనుల్లో ఎండల్లో సూడి అయ్యా దరమమంటూ ఒకరికి సెయ్యి సాపుతానా" అనేది చుక్కమ్మతో గర్వంగా.

ఒకనాడు ఎల్లాలు దిగువతిరుపతినుంచి సరుకుల బస్తాతో వచ్చి అవ్వవాళ్ళదగ్గర చతికిలబడింది ఊళ్ళో విశేషాలు ఏకరువు పెడుతూ.

"సూసినావా ఓ లమ్మా! అల్లి సెంద్రమ్మ సెరగవ్వా, కానుపు రాలేదని నిన్న టేల దరమాస్పత్రిలో బడేసినారు. మా సక్కని కానుకును కన్నదవ్వా"

"అడుక్కునేవాళ్ళకి ఆసుపత్రిలో సోటిచ్చినారే"

"ఇప్పుడుండే దొరసానమ్మ మా దరమ బుద్ధిమి. బీదాళ్ళంటే పానాలిత్తదవ్వా! నేను ఆరికి వాడిగా పుల్లలేత్తుండా. మన సుక్కమ్మని అడికే తీసుకెళ్దా మని ఉండెద.

"కానుతే! ఇలాంటి ఏసాలు మప్పక. ఆసుపత్రోళ్ళకి పోయడానికి సెబ్బులేకుం డాయి యాడతెచ్చేది. సిత్రాలు."

"మాలావు సెబ్తుండావులే సుక్కమ్మకి. నీకెందు కూరుకో. నేనే సుక్కమ్మని ఆ యమ్మోరు మాలచ్చిమి పాదాల బడేత్తా"

ఒప్పుకుండుకోచ్చింది, అవ్వకి. కాని అవ్వకి ఎల్లాలంటె భయం. ఇప్పటికి ఎల్లాలుకి అవ్వ సరుకులకి 4 రూ బాకీ. దెబ్బలాట వేసుకుంటే నిలుచున్న పళంగా 4 రూ కక్కాలి. అందుకని కిమ్మనలేదు.

ఇంకొకనాడు ఎల్లాలు సరుకులబస్తాతో

తల్లి: అదేమిటిరా! అల్లా పరుగెత్తుకు వస్తున్నారేం?

పిల్లలు: అది కాదమ్మా! మన పక్కింటి సోము, మైనంతో తేలుబొమ్మ చేసి మమ్మల్ని భయపెట్టుతున్నాడమ్మా!

— 'మహేశ్' (మద్రాసు)



ఉషా పంకాలు
సాటిలేని పనితనం
తీరుచేయబడిన సౌష్టవమైన నిర్మాణం
తక్కువ కరెంటు వాడే బహుసమర్థమైన కెపాసిటేటర్ మోటారు
అన్నిచోట్లా అధికమైన అందం, సౌఖ్యం ఇచ్చును.
60", 56", 48", 36" లలో లభిస్తున్నవి – 220 వోల్టులు 50 సైకిల్సు

జే ఇంజనీరింగ్ వర్క్సు, లిమిటెడ్, కలకత్తా.
సర్కిల్ సేల్సు ఆఫీసు : 7, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 1.

దక్షిణ ఇండియాకు ఏజెంట్లు :
అల్లయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్,
7, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 1.

రొప్పుతో రోజుతూ వచ్చింది. బస్తా క్రింద బడేసి జేవురించిన మొగంతో.

"అళ్ళనోట్లో అగ్గెట్ట! అళ్ళ కడుపు కాలిపోనూ! అళ్ళజిమ్మడ! ఎంత పని సేసినారో. సెంద్రమ్మ బిడ్డకంట్లో పసరోసి గుడ్డోడ్ని సేసినారు. సెంద్రమ్మ ఒకే ఎగాన ఏడస్తండది." అన్నది చేతులు తిప్పుకుంటూ.

"ఓస్ అంతే గంద. మా అయ్య మా అమ్మ గన్నాళ్ళిద్దర్ని గుడ్డోళ్ళని సేసినాడు. కళ్ళూ, కాళ్ళూ, సేతులూ సక్కంగుంటే ఎవురూ ముష్టెయ్యరు. ముష్టి లేకపోతే అడుక్కు సేవోళ్ళకి కూడేది?" చుక్కమ్మ ఒళ్లు జలదరించింది. గుండె గుభేలుమంది. "అమ్మో! కూటికోసం కన్నోళ్ళని గుడ్డోళ్ళని సేస్తారా!"

-ఓయబ్బ! ఏం నీతులు సెబుతుండావు. 4 రోజులు కూడు లేకుంటే తెలుస్తది ఎవరెక్కవో." అంది అవ్వ కోపంతో.

కూర నంజుకుంటూ మూకుట్లో నూకల జావ జుర్రుతున్న ఎంకటేసు పక పక నవ్వుతూ "కోటియిద్దెలు కూటి కోసం. అడుక్కోడం కూడా ఒక యాపారం. సూడుపిల్లా! నువ్వు గుడ్డిదానవయినందుకు గుడ్డోడ్ని కంటివా మనింట మాలచ్చిమి పలుకుతాది. ఏడుకొండల సామికి మొక్కుకో" అన్నాడు. చుక్కమ్మ నిలువునా నీరయింది. తాను గుడ్డి దవడం చేతనే కదా తన బ్రతుకింత దిక్కుమాలింది. ప్రపంచంలో అందమంతా తనకు కరవయింది. ఎండనక వాననక చెయ్యి చాపి బ్రతుకు వెళ్ళబుచ్చుకోవలసివచ్చింది. ఛా! తన బిడ్డకెప్పుడూ ఈ పాడురాత పట్టకూడదు! హఠాత్తుగా చిన్నతనంలో అవ్వ తన కంట్లో పసరుపోయడం ఆమె మెదట్లో మెరసింది. అమ్మో! అప్పటినుంచే ఆమె కళ్ళుపోయాయి. ఈ ముసిలిముండ తన బిడ్డ కళ్లు తీస్తే తనకేం గతి! ఆమె నోరు తడి ఆరిపోయింది. అమ్మో! అంటూ ఆమె ఎల్లాలు ఒడిలో పడిపోయింది. ఎల్లాలు ఆమెను చంటిబిడ్డలా పొదివి పట్టుకుంది.

నాటినుంచీ చుక్కమ్మ నిద్రాహారాలు మాని మర్మాంతకమైన మనోవ్యధతో కల్యమైపోసాగింది. అవ్వ తన్ను చేసినట్టే తన బిడ్డనూ గుడ్డివాణ్ణి చేస్తుందన్న నమ్మకం ఆమెల్లో పాతుకుపోయింది. ఎవరూ లేనప్పుడు వెక్కి వెక్కి ఏడుస్తూ ఎల్లాలుతో చెప్పుకునేది తన అనుమానాన్ని. ఎక్కడికన్నా తన్ను తీసుకుపొమ్మని ఎల్లాలును బలవంతం చేసేది. కాని ఎల్లాలు మాత్రమేమి చేయగలదు? చుక్కమ్మ మగనాలి. మగడికి ఇష్టం లేకుండా తాను చుక్కమ్మను తీసుకుపోలేదు. ఒకవేళ తెగించినా ఇద్దరికీ వెంకటేసు చేతిలో చావు తప్పదు. వెంకటేసు కోర మీసాలు, మెలి దిరిగిన కండలు, ఎఱ్ఱని కళ్ళు చూస్తేనే ఎల్లాలుకు భయం.

క్రమంగా చుక్కమ్మకు నెళ్ళాళ్ళే పొద్దులు నిండాయి. కనలేక, కళ్ళలోకి ప్రాణాలు వెళ్లుకొచ్చి, చుమ్మలు చుట్టుకుపోతున్న చుక్కమ్మని ఎల్లాలు కష్టంమీద ఆస్పత్రికి చేర్చింది. ఆస్పత్రిలో చుక్కమ్మకి మత్తుమందిచ్చి బిడ్డను బైటికి లాగారు. తెలివి వచ్చిన తక్షణం బిడ్డ కళ్లు తడిమి చూసుకుంది చుక్కమ్మ. నీరసంగా "నా బిడ్డ కళ్లు" అన్నది. "సక్కంగున్నాయి శ్రీకాలులా" అన్నది ఎల్లాలు సంతోషంతో. కొడుకును చూడడానికి వచ్చిన వెంకటేసునూ, ముసలవ్వనూ చూచి చుక్కమ్మ గాలికి రావాకులా వణికిపోయింది. వాళ్ళు వెళ్ళేవరకు ప్రాణాలు బిగబట్టుకుని వెళ్ళగానే "అమ్మ నా బిడ్డ కళ్లు" అంది కంటనీరు పెట్టుకుంటూ.

"ఇదేలోలమ్మ! ఆసుపత్రిలోనే నీ బిడ్డ కళ్ళకు భాడిసే స్తరుకున్నావా" అంది ఎల్లాలు.

అవును ఇంటికి వడితే కొడుకు కళ్ళుపోతాయి. ఇంటికి వెళ్ళక ఇంకెక్కడికి వెళ్ళగలదు? తన బిడ్డ కళ్లు ఎలా రక్షించుకోగలదు. అహో రాత్రాలు చుక్కమ్మ మెదడు ఈ ఆలోచనతో నీరైపోసాగింది.

చుక్కమ్మ క్రమంగా తేరుకుంది. రౌండుకు వచ్చిన డాక్టరమ్మ చుక్కమ్మ ఆస్పత్రినుంచి మరునాడు వెళ్ళిపోవచ్చునన్నది. పిడుగు పడినట్టయింది చుక్కమ్మ నెత్తిమీద. అమాంతంగా క్రిందకు దూకి తేసుముకుంటూ డాక్టరు కాళ్లు పట్టుకుంది.

"రచ్చించాలి మా లచ్చిమి తల్లీ! రచ్చించాలి! నా బిడ్డను సాకలేను. నాకు మల్లే అడుక్కు సేవోణ్ణి సేయలేను. నా బిడ్డకళ్లు పోగొట్టుకోలేను. రచ్చించాలి!" అని వెక్కి వెక్కి ఏడ్వసాగింది. డాక్టరు అత్యాశ్చర్యంతో ఎల్లాలువంక చూసింది. ఎల్లాలు ఏడుస్తూ చుక్కమ్మ దీనగాథనీ, ఆమె అనుమానాన్నీ డాక్టరుకు తెలియ చెప్పింది. కథంతావిని డాక్టరు చాలసేపు మాట్లాడలేదు. ఆమె హృదయం నవనీత తుల్యం. ఆమె స్వయంగా అనాథ శరణాలయంలో పెరిగింది. అందుకనే బాధితులైన తోటి జీవుల హృదయవేదన నామె ఇట్టే అర్థం చేసుకోగలుగుతుంది. చిట్టచివరకి "నీ కొడుకును నాదగ్గర వదలి వెళ్ళిపో. వాడికి చదువు సంధ్యలు చెప్పించి ప్రయోజకుణ్ణి చేస్తాను. పెద్దవాడైం తరువాత నీదగ్గరకు తిరిగివస్తాడు. ఏమంటావు" అన్నది దయతో.

తనబిడ్డ! తన రక్తాన్ని పంచుకుని పుట్టిన బిడ్డ! తన ప్రాణం! అతన్ని వదిలిపెట్టి ఎలా బ్రతకగలదు. ఒకప్రక్క బిడ్డ ఎడబాటుతోడి రంపుకోత. ఇంకొక ప్రక్క అతని గుడ్డితనం. నీచజీవితం. చుక్కమ్మ తన బిడ్డ భావిభాగ్యాన్ని కాంక్షించి అతని ఎడబాటుకే నిశ్చయించుకుంది. కొడుకును వణకుతున్న చేతులతో డాక్టరమ్మ కప్పగించింది. డాక్టరమ్మ చుక్కమ్మ ఫోటో తీయించి, ఆమె సంగతులన్నీ వ్రాసుకుని దగ్గర పెట్టుకుంది.

మరునాడు తన పంచప్రాణాలు డాక్టరమ్మదగ్గర దిగవిడిచిన చుక్కమ్మ కట్టె కొండమీదకి తరలివెళ్ళింది. మకాము చేరగనే నెత్తి నోరు బాదుకుని ఏడుస్తున్న అవ్వ ఆమె చుట్టుచేరి ఆశ్వాసిస్తున్న బిచ్చగాళ్ళు కనిపించారు. అవ్వ దాచుకున్న సొమ్మంతా దోచుకుని వెంకటేసు పారిపోయాడని తెలిసి నిలువునా కూలిపోయింది చుక్కమ్మ. డబ్బుపోయి ఏడుస్తున్న అవ్వకు మనుమడు ఆస్పత్రిలోనే చచ్చిపోయాడని ఎల్లాలు చెప్పిన విషయమే పట్టలేదు.

చుక్కమ్మ కొండపైకి వెళ్ళిన కొత్తలోనే డాక్టరుకు కొత్తఊరుకు బదిలీఅయి వెళ్ళిపోయింది. అవ్వకూడ డబ్బుపోయిందన్న విచారంతో తీసుకు తీసుకు చచ్చింది. కాని ఎల్లాలుమాత్రం చుక్కమ్మను వదలలేదు. జీవితసంగ్రామంలో దెబ్బలుతిని

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి - నెల్లూరు జిల్లా.

వెస్టెండ్ వాచ్ కంపెనీ
వారి కొత్త అలారం టైంపీస్
5 సం॥ పూచీ, నలుచదరం ఆకారం.

4" X 4" సైజు. ధర మాత్రం రు 25/-లు. ప్యాకింగ్ పోస్టేజి రు. 2/- అదనం. రు 2/4 తో ఆర్డరు పంపిన ప్యాకింగ్ పోస్టేజి ఉచితం.

ALL INDIA TRADERS (A)
31, Gorachand Bose Road, Calcutta 6.

★ వార ★

ఆశ్రయహీనయైన చుక్కమ్మకు ఎట్టాలు ఒడిలో మాతృస్థానం లభించింది. ఎట్టాలు చుక్కమ్మను అకుక్కోవడం మానమని ఎంతో బ్రతిమాలింది. కాని చుక్కమ్మ వినలేదు.

"అమ్మా! నీ సంపాదన నీపొట్టకే సాలదు. రెండు పానాలకి ఎట్టా సాలుతుంది సెప్పూ? డాక్టరమ్మ నా బుడ్డోడ్ని ఏనాటికన్నా నా కాడికి పంపుతానని సెప్పింది గందా నే నీడ లేక పోతే నా బుడ్డోడు నా కాడికి వచ్చి నన్ను కానక తింగల్లిపోతాడేమో" అనేది.

అదే ఆమె జీవితాశ. ఆ ఆశతోనే జీవితంలో 20 ఏళ్ళు బరువుగా వెనక్కు తోసింది. దుఃఖభారంతోనూ, వయస్సు మళ్ళిపోతుండడంవల్లా ఆమె శరీరం ముడుతలుపడిపోయినా చుక్కమ్మ మనస్సు మాత్రం ఈ ఆశతోనే నిత్యనూతనంగా చిగురులు తొడుగుతున్నది. పాలుతాగి పారాడే పసిపాపడిరూపం దగ్గరనుంచి దిన దినమూ ఆమె మనోవీధిలో తన బిడ్డడి రూపాన్ని చిత్రించుకుని ఆనందించింది. నేటికి 20 యేళ్ళ యువకుడుగా తన బిడ్డడ్ని ఊహించుకుని అతనికోసం అనుక్షణం ఎదురు చూస్తున్నది చుక్కమ్మ. తన ముందునుంచి దాటిపోయే అడుగుల అలికిడిలో తన బిడ్డ అడుగుల సవ్వడికై వెతుక్కుంటున్నది. తన ముందు ఆగిన యువకులపాదాల సవ్వడికి ఆమె గుండె గుబగుబలాడగా, చెవులు రిక్కించి, ఆత్రంతో "అమ్మా" అనే తీయని పిలుపుకై ఆరాటపడేది. ఆ తీయని పిలుపు వినిపించకుండానే ఆ పాదాలు తన్ను దాటిపోయినప్పుడు ఆమె బరువుగా నిట్టూర్చి కన్నీరు కార్చేది.

20 ఏళ్లనుంచి ఏ మహాభాగ్యంకోసం, ఏ తీయని పిలుపుకోసం, చుక్కమ్మ ప్రాణాలు నిలుపుకుని ఎదురు చూస్తున్నదో, ఆ సుదినం రానే వచ్చింది.

డాక్టరమ్మ దయవల్ల అనాథశరణాలయంలో చేర్చబడి, పెరిగి, ప్రయోజకుడై నవనాగరికుడైన వెంకటరావు, తన తల్లి జీవితగాథ తెలుసుకుని తల్లి ఫోటో పట్టుకుని కొండ ఎక్కుతున్నాడు. ప్రతి బిచ్చగత్తె ముందు ఆగి, దాని ముఖాన్ని జాగ్రతగా పరీక్షిస్తూ తన దగ్గరున్న ఫోటోతో సరి చూసుకుంటున్నాడు. క్రమంగా ఆ బూటు పాదాల ఇనప నాడాల టకటకలు చుక్కమ్మముందుకు వచ్చి ఆగాయి. మాసి చీకిన చీరె చిరుగుల్లోంచి, ముడుతలుపడి, ఎండిపోయి, లావణ్యలేశమైనా లేని శరీరంతో, నెరసిన చింపిరి జుట్టుతో, కన్నీటి చారి కలుకట్టి మలినమైన ముఖంతో, మూర్తీభవించిన దైన్యమూర్తిలా కూర్చుని వణుకుతూ బొంగురుపోయిన కంఠంతో ఆగి, ఆగి, "నూడ కళ్ళు లేవు నారాయణా" అని పాడుతున్న చుక్కమ్మను చూచాడు. తన చేతులోని ఫోటోతో ఆమె ఇప్పటిరూపాన్ని సరిపోల్చి చూసుకుంటూ ఆమె ముందు నిల్చున్నాడు. తనముందు ఆగిన యువకుడి పాదాల సవ్వడికి చుక్కమ్మ చటాలున పాట ఆపి వేసింది. చెవులు రిక్కించి, అనంతమైన ఆవేదన, ప్రతీక్ష ముఖంమీద తాండవమాడుతుండగా, వణకుతున్న చేతులుచాపి పైకి చూచింది చుక్కమ్మ. ఫోటోలోని ముఖకవళికలు చుక్కమ్మ ముసలి మొగంలో వెతుక్కుంటూ అనుమానంతో "నీ పేరు చుక్కమ్మేనా" అన్నాడు వెంకటరావు క్లుప్తంగా. విద్యుత్ప్రసారమయినట్లు ఒక్కసారి చుక్కమ్మ నాళనాళాలూ ఉత్తేజితమయ్యాయి. "వెంకటేసు కంఠం!" "ఇతడే నీ కొడుకు" "ఇతడే నీకొడుకు" అని ఆమె అంతరాత్మ నొక్కి నొక్కి చెప్పినట్లైంది. 20 ఏళ్ళనుంచి అణచిపెట్టిన మాతృప్రేమ వాహిని ఒక్కసారిగా గట్లు త్రెంచుకున్నది. ఆ చిరకాలేని ప్రేమావేగాలతో ఆమె ఉవ్వెత్తున లేచి నిల్చుని "నా కొడకా" అని చేయిచాచింది.

నవనాగరికుడైన వెంకటరావు గభాలున వెనకడుగు వేశాడు. ఈ చింకిరి గుడ్డల, చీకిరి బాకిరి, చీకుముసలిదా తనతల్లి! *Nonsense* ఇది నమ్మడానికి వీలులేని విషయం. స్వప్రయత్నంతో జీవితోన్నత్యశిఖరసీమలనందుకున్న వెంకటరావు అహం దెబ్బతిన్నది. తనవంటి సంస్కారి, నాగరికుడు, గొప్పవాడు, ఈ బిచ్చగత్తె కడుపునా పుడతా! అన్యాయం. విధి తనకెంత అన్యాయంచేసింది! అడుక్కు బ్రతికే ఈ నికృష్టురాల్ని తన తల్లిగా తెలుపుకుని, సాటి ఉద్యోగస్థులలో తలెత్తుకుతిరగగలడా! అలా ఎప్పటికీ జరగదు. తనఎదురుగా తనగౌరవం పేక మేడలా కూలి, సాటివారితో తాను హాస్యాస్పదుణ్ణి కావడం ఎప్పటికీ సహించడు. ఒకవేళ ఈమె కడుపున తాను నిజంగా పుట్టినా, పుట్టగానే తనతోటి బంధనాన్ని త్రెంపుకున్న ఈమె విషయంలో తన విధ్యుక్త ధర్మమేమీ లేదని నిశ్చయించుకున్నాడు వెంకటరావు. ఈమెకూ తనకూ స్వర్గపాతాళాల వార. నవనాగరికుడైన వెంకటరావు దృష్టిలో ఈ వార దాటరానిదైపోయింది. చటాలున వెనక్కు తిరిగి, తన కాలిబూట్ల ఇనపనాడాల టకటకలు చుక్కమ్మ గుండెల్లో సమ్మెట పోట్లలా మోగుతుండగా మాట్లాడకుండా వెళ్ళిపోయాడు నవనాగరికుడైన వెంకటరావు. గుండెల్లో తెర్లే రక్తమే కన్నెరై పారగా, గుండె ప్రీలిపోయే శోకంతో ఒక్కసారి "నా కొడుకా" అని అరిచి వెనక్కు విరుచుకుపడిపోయింది చుక్కమ్మ. ★

నాలుగైదు పెద్ద పెద్ద బ్యాంకులు పెట్టి విజయవంతంగా నడిపిన ఒక పెద్ద మనిషికి షష్టి పూర్తి వుత్సవం వైభవో పేతంగా జరుగుతున్నది. ఆ సందర్భంలో పత్రికా విలేఖరి ఒకడు ఆయన దగ్గరకు వెళ్లి "మీరు యీ బాంకింగ్ బిజినెస్ లో ఓం ప్రథమంగా ఎల్లా ప్రవేశించారో కొంచెం చెప్పుతారా?" అని సవినయంగా అడిగాడు.

"దానికేముంది? నాకారోజుల్లో చెయ్యటానికి ఏపనీ దొరకలేదు. చాలా దీర్ఘంగా ఆలోచించి, ఒకరోజు వుదయాన్నే మా వీధి వాకిట్లో 'బాంక్' అని పెద్ద అక్షరాలు వ్రాసిన బోర్డు ఒకటి తగిలించాను. అరగంట గడిచేలోగా ఒక పెద్దమనిషివచ్చి రు. 100 డిపాజిట్ చేసి వెళ్లాడు. మరొక పదినిమిషాలు గడిచేలోగా యింకో పెద్దమనిషి వచ్చి రు. 200 లు డిపాజిట్ చేశాడు. దాంతో నాకు ధైర్యంవచ్చి, నాడబ్బు పది రూపాయలుడిపాజిట్ చేశాను." అన్నాడు ఆపెద్దమనిషి.